# ప్రణయ పరిణామము

గుండిమెడ వేంకటసుబ్బారావు గారు

అక్బర్ చక్రవర్తి పరిపాలనమునందు అవి కడపటి దినములు. సూర్యాస్తమయమైనది. ఢిల్లీ నగరమునందలి చౌక్ బజారునందు స్వయంకృతములైన కొన్ని టోపీల నమ్మికొని పదునాల్గేండ్ల ప్రాయముగల యొక బాలిక గృహోన్ముఖియై పోవుచుండెను. ఆమె కట్టు వస్త్రము రక్తవర్ణముకలిగి యరుణకాంతులు వెదచల్లుచుండెను. అప్పుడప్పుడే యాకసమునందు నక్షత్రము లొక్కటొక్కటిగఁ బొడఁ గట్టుచు గగనేందిర కలంకార ప్రాయము లగుచుండెను. ప్రకృతియంతయు శాంతిమయమై తోఁచుచుండెను. ఈ మనోహర దృశ్యమును తదేక దృష్టిగఁ జూచుచు నాబాలిక పరాధీన మానసయై పయనము సాగించుచుండెను. శోభామయమైన యా సాయంసధ్యాదేవత తప్ప వేఱేమియు నామె దృష్టిపథమున లేదు. రక్తకాంతులఁ గ్రక్కుచున్న యామె వస్త్రమును గాంచి బెదరి యాప్రాంతమునఁ ద్రిమ్మరుచుండిన యొక యెనుబోతు అకాలమృత్యువువలె నామెవైపుఁ బరుగిడుచుండుటయు నామె చూడలేదు. ఎనుబోతు భయంకరాకారమున నాసికారంధ్రములనుండి విస్ఫులింగముల వెడలించుచు నాబాలికను సమీపించుచుండెను. పిడుగుపాటులవలె భూమి నదరించుచుండిన యాజంతువు పదఘట్టనముల కామెయదరిపడి తెలివిగాంచి వెనుకకుఁదిరిగి, నడగొండవలెఁ బైఁబడవచ్చుచుండిన యాఘోరాకృతిని గాంచి, కెవ్వునఁ గేకవైచి ప్రాణభయమునఁ బరువిడ నారంభించెను. సరి! ఇంక నొక్క క్షణమాత్రమున నా యెనుబోతు పదాహతులచే నాబాలిక కుసుమకోమలశరీరము ఛిన్నాభిన్నమై పోవును! ఆపాదమస్తకము నామె శరీరము గడగడ వడకనారంభించెను. ఇంక నామెను రక్షించువా రెవ్వరు? అనాధరక్షకుఁడగు సర్వేశ్వరుఁడు! ఇంతలో నొకానొక యవ్యక్తహస్తమునుండి యొక బాణము వెలువడి యాయెనుబోతు శిరః ప్రదేశమును భేదించి చొరఁబాఱెను! గిజగిజ గింజుకొనుచు నాజంతువు నేల వ్రాలెను. ఈ విచిత్ర దృశ్యమును జూచి యచ్చెరువొందుచు నా బాలిక కొయ్యబారి నిలువఁబడెను! "నన్ను మృత్యుముఖమునుండి రక్షించిన పుణ్యాత్ము లెవ్వరు?" అని యామె దశదిశలను బ్రశ్నించుచుండెను. ఇంతలో మనోహరమైన యొక రణాశ్వముపై నాసీనుఁడై తనవైపునకు వచ్చుచుండిన యొక రాజపుత్త్రుఁ డామెకు దృష్టిగోచరుఁడయ్యెను. అనతికాలములోనే యాతఁ డామెను సమీపించి "నీకేమియు నాపద సంభవింపలేదుకదా?" యని



"నీకేమియు నాపద సంభవింపలేదుకద"

మృదుమధుర కంఠస్వరమునఁ బ్రశ్నించుచు గుఱ్ఱముపైనుండి నేలకు లంఘించెను. ఇదివఱకిట్టి కారుణ్యమెన్నఁడును జవిచూచియెఱుఁగని యాబాలిక యీ మాటలకు ఆశ్చర్యపడినోట మాటరాక నిలచియుండెను. అంత నాతఁడు తన చేరుమాలును దీసి యామె కన్నుల నీరద్దుచు "బాలా! భయపడ వలదు. రమ్ము. నిన్ను నీయింటియొద్ద విడచివచ్చెదను," అని యామె ననుసరించెను. నిశ్శబ్దముగ వారిద్దఱును పయనము సాగించుచు నాబాలిక కుటీరమును సమీపించిరి. ఇంతవఱకును భయవిభ్రాంతులచే మాటలేక యుండిన యాబాలిక యిప్పు డించుక ధైర్యము వహించి గద్గద స్వరమున "ఇదియే మాకుటీరము" అనిపల్కెను. ఇరువురును లోని కేగిరి.

జరిగిన భయంకరోదంత మంతయు నెఱింగి యా బాలికామణితల్లి యానందపారవశ్యమున బాష్పములు రాల్చుచు నారాజపుత్త్రునకు హృదయపూర్వకముగఁ గృతజ్ఞతాభివందన మొనరించెను. అందుల కాతఁడు "అమ్మా! ఇందు నేనొనర్చిన విశేష మేమి? ఆపదయందుండిన యొకానొక యబలామణి ప్రాణములఁ గాపాడఁదలంపని నిష్ఠురాత్ముఁడు రాజపుత్త్రవంశమునఁ గలఁడా?" అని వినయపూర్వకముగ మాఱుపల్కెను. పిమ్మట నాతఁడావృద్ధాంగనవలన వారిపూర్వచరిత్ర మంతయుఁ దెలిసికొనెను. ఆబాలికపేరు కమలాకుమారి. ఆమెతండ్రి ఢిల్లీయందు వస్త్రవ్యాపారముఁ జేయుచుండిన లక్ష్మణసింహుఁడు! కమల పండ్రెండవయేఁట నామెతండ్రి మరణిం

చెను. ఆతనిమరణానంతరము వారిబంధువులు తమ జీవనాధారమైయుండిన యా వస్త్రాగారమును సహితము వశపఱచుకొని యీమాతాపుత్త్రిక లిరువురను నిరాధారులనుజేసి విడచిరి. ఇప్పుడీయిరువురును మిక్కిలి దీనావస్థయం దుండిరి. కలుషాత్ముల విషదృష్టులనుండి సౌందర్యరాశియగు కమలను రక్షించుటకై పాప మాయనాథవృద్ధాంగన ఢిల్లీనగరమును బరిత్యజించి యచ్చటి కనతిదూరమం దున్న "కుతుబ్ మినార్" ప్రాంతమున నా కుటీరమును నిర్మించుకొని కాయకష్టమున జీవనమును సాగించుకొనుచుండెను. ఈ యుదంతమంతయు నాలించి యారాజపుత్త్రుఁడు దుఃఖభారమున లేవలేక లేచి మరలఁ దమ్ముఁజూడ వచ్చెదనని వాగ్దానముఁజేసి యచ్చోటుఁబాసి వెడలిపోయెను.

II

మరునాఁడు కమల యుదయ మాదిగఁ బ్రతినిమేషమును కుటీరగవాక్షమునుండి వెలుపలికిఁజూచుచు నెవ్వరినిమిత్తమో యత్యాతురమున నిరీక్షించుచుండెను. కాని, యామె యెదురుచూచుచుండిన వ్యక్తి యెప్పటికిని వచ్చుట కానరాదు. అస్తమయమైనది. ఆకసము ధూసరచ్ఛాయావృతమై నిరాశను ప్రకటించుచుండెను. ఇంతలో నడుగులచప్పుడు వినవచ్చెను. ఒక వృద్ధమహమ్మదీయుఁడు నలుగురు సేవకులచేఁ గొన్ని భక్ష్యపదార్థములను, కొన్నివస్త్రములను మోయించుకొని వచ్చి యాకుటీరముముంగిట దించెను. వానిని గమలతల్లి గ్రహింప నంగీకరింపకున్నను, ఆ వృద్ధమహమ్మదీయుఁడు పదార్థముల నచ్చట విడచి మాఱుమాటాడక తనదారినిఁబోయెను. అంత నామాతాపుత్త్రిక లిర్వురును, తమ దారిద్ర్యజీవనమునకు జాలినొంది తమక్షేమాభిలాషియగు నా రాజపుత్త్రుఁడే యభిమానవిశేషమున నాపదార్థములను బంపెనని నిశ్చయించుకొని, వానిని స్వీకరించిరి. కాని, యావస్తువులు కమల కానందమునకుమాఱు మఱింత హృదయవేదనను గలిగించెను. అప్పటినుండియు నామెహృదయాంతర్గతమగు ప్రేమజ్యోతి ద్విగుణీకృతమై విరాజిల్లెను. ఎట్లైనను దన హృదయము నపహరించిన యారాజకుమారు నొక్కసారి చూడవలయు నను కుతూహలమామె కధికమయ్యెను. కాని, యామె తన మనోరహస్యమునుగుప్తపఱచుకొన నెంతయో యత్నించెను. మఱునాఁడు రాజపుత్త్రుఁడు తప్పక వచ్చునని యామె పుట్టెడాసతోఁ బ్రతీక్షించుచుండెను. కాని యానాఁడు సహితమామె విఫలమనోరథ యయ్యెను. గడచిన నాఁడు వచ్చిన యావృద్ధ మహమ్మదీయుఁడే నేఁడు సహితము ఎప్పటియట్లఁ గొన్ని పదార్థములను వారియింట విడచిపోయెను. ఈ విధముగఁ బ్రతిదినము నావృద్ధుఁడేవో తినుబండములను గొనివచ్చి వారి కుటీరమున విడచిపోవుచుండుట వాడుకయయ్యెను. కాని, రాజపుత్త్రుని పునర్దర్శనము మాత్రము కమలకు మఱి ప్రాప్తించలేదు. నానాఁటి కామె హృదయము విరహాభారమునఁ గ్రుంగిపోవుచుండెను.

ఒకనాఁటి సాయంసమయమున నెప్పటియట్ల నావృద్ధమహమ్మదీయుఁడు తమ కుటీ

రమునకు వచ్చినంతనే కమల తన ప్రాణదాత యగు నా రాజపుత్రయువకునిఁ గూర్చి వాని నడిగెను. అంత నావృద్ధుఁడు " రాజపుత్త్రుఁ డెవ్వఁడు?" అని మోము చిట్లించుకొనుచుఁ బ్రశ్నించెను. అందులకు కమల" అనుదినము నీచేత నీ పదార్థములను మా కందఁజేయుచుండిన యాతఁ డొక రాజపుత్త్రుఁడు కాఁడా?" అని తిరుగఁ బ్రశ్నించెను. అంత నాతఁడు గంభీరముగ "నాచేత రాజపుత్త్రుఁ డెవ్వఁడునీపదార్థములనుబంపుచుండుటలేదు." కుటీరమునుఁ జొచ్చి యా యనాథ యువతులకు దర్శనమిచ్చెను. దుఃఖాకులమై యుండిన కమల మానస మానందభరిత మయ్యెను. ఆమె ముఖపద్మము వికసించి తేజోమయమయ్యెను. అంత నామె తల్లి రాజపుత్త్రునిఁ జూచి, "నాయనా! నేటినుండియు మాకు నీవెట్టిపదార్థములను మఱి పంపవలదు," అని దీనముగఁ బల్కెను. అందుల కారాజపుత్త్రుఁ డాశ్చర్య మభినయించుచు, " పదార్థములా ? ఏమిపదార్థములు? నేనెట్టిపదార్థములనుమీకుఁ



నాచేత రాజపుత్త్రుఁ డెవ్వఁడు నీపదార్థములను బంపుచుండుటలేదు."

బంపుచుండుటలేదే! మంచిది. ఆతఁ డెవ్వఁడో నాకుఁ గానవచ్చిన నేను వలదని చెప్పెదనులెండు," అని పల్కెను. ఈ మాటల యర్థ మా మాతా సుతలకేమియు బోధపడ లేదు. కమల చిత్తవృత్తి యల్లకల్లోలమై యనేకవిధముల మాఱుచుండెను. పిమ్మట నావృద్ధాంగన, " నాయనా ! నేను దొలుత నడుగ మఱచితిని. నీనామ మేమి ? నీయుదంత మంతయుఁ దెలియఁ జెప్పిమమ్మానందింపఁ జేయుము," అని వేఁడెను. అందుల కాతఁడు " నేను రాజపుత్త్రుఁడను. నాపేరు కుమారసింహుఁడు. నేను మొగల్ సైన్యాధ్యక్షుఁడగు రాజా మానసింహుని బంధువర్గములోని వాఁడను, " అని ప్రత్యుత్తర మిచ్చెను.

అని మాఱువల్కి వెడలిపోయెను. ఈ ప్రత్యుత్తరముచేఁ గమల మానసము నావరించుకొనియుండిన యంధకారము మఱింత గాఢమైనది. ఆమె [illegible]డేవిషయమును విస్పష్టముగఁ దెలియుటలేదు.

మూఁడు దీర్ఘమాసము లతికష్టముగగడిచిపోయినవి. ఒకనాఁటి సాయంసమయముననాకస్మికముగ నానాఁటి రాజపుత్త్రయువకుఁ డా

ఈవిధముగ వా రన్యోన్యము నెఱింగిరి. నాఁటినుండియుఁ గుమారసింహుఁడు వారికుటీరమునకుఁ బలుమారు వచ్చుచుండుటయుఁ, గమలాకుమారితోఁ జనవుగ మాటలాడుచుండుటయు జరుగుచుండెను. ఆమెతల్లి యిందుల కెట్టియభ్యంతరమును జెప్పకపోవుట యటుండ, వా రిరువురకును వైవాహికసంబంధ మేర్పడుఁగాక యని నిరంతరముఁ దనహృదయమునఁ బరమేశ్వరునిఁ బ్రార్థించుచుండెను.

దినములు గడచినకొలఁదియు కమలాకుమారసింహుల హృదయములను బంధించి యుండిన స్నేహపాశము బలవత్తర మగుచుండెను. కమల పొందుచుండిన యానందమునకు మేరయే లేదు. ఈవిధముగ నొకసంపూర్ణవత్సరము మహోత్సాహమునఁ గడచిపోయెను. కాని, యింకమీఁద నొకభయంకరదుఃఖసముద్ర మామెను ముంచనున్నదని కమల కేమి తెలియును? హఠాత్తుగ కుమారసింహుఁ డా కుటీరమునకు వచ్చుట మానెను ఇందులకుఁ గారణమేమైయుండును? ఎంత యోచించినను గమల కేమియుఁ దోఁచుటలేదు. ఆమె తన దురదృష్టమును నిందించుకొనుచుండెను. అహోరాత్రములు యోచనానిమగ్నయై గడపుచుండెను. ఆమెహృదయ మల్లకల్లోలమై మరల నంధకారబంధురమయ్యెను.

III

“పాపము! కుమారసింహున కేమి కష్టమునంభవించెనో! యేమి యాపద వాటిల్లెనో! లేకయున్న, నాసౌఖ్యమే తన సౌఖ్యముగ నెంచి, నాయానందమే తన యానందముగ భావించి, యనవరతము తనసాన్నిధ్యభాగ్యము నాకొసంగుచుండిన యాతఁడు రాకయుండుటకుఁ గారణమేమి?” యని కమల పరిపరి విధముల యాలోచనములతో దిన మొకయుగముగా గడుపుచుండెను.

ఇట్టి మనస్తాపమున నామె దగ్ధమగుచుండ, వేఱొక హృదయవేదనసహిత మామె నావరించి కల్లోల పెట్టసాగెను. దుర్భరమైన జరాభారమునకు, పుత్త్రికా జీవనవిషయికమైన యాంతరంగిక విషాదభారము తోడై యామె తల్లిని మంచముపైఁ బడవైచెను. ఇంక నామెను గనిపెట్టుకొనియుండు భారము కమలపైఁ బడినది. అహోరాత్రము లామె తల్లిమంచముప్రక్కఁ గూర్చుండి యుపచారములు చేయుచుండెను. కాని, యాహారవిహీనులై యెంతకాలము వారు జీవించఁ గలరు? జీవనమంతకంతకు వారికిదుర్భరమగుచుండెను. ఈవిశాలజగమున నేకమాత్ర బాంధవమైన కమల యామెతల్లినిఁ గాపాడుకొనుట యెట్లు? ఎట్టకేలకుఁ గమల జీవనోద్యోగమునకై ఢిల్లీ నగరమునకుఁ బోవుటకు నిశ్చయించుకొనెను. అచ్చటఁ గుమారసింహునిఁ దప్పకఁ జూడఁగలనను యాశ యామె కించుక యుత్సాహముఁ గలిగించెను. ఈ యుత్సాహమే తనకు మార్గప్రదీపకముగనామెయొకనాఁటియుదయమునఁ దల్లియొద్ద సెలవుగైకొని, ఢిల్లీపురాభిముఖయై బయలు వెడలెను. మార్గమధ్యమున నామె యనేక వికృతాలాపములకు గుఱి కావలసి వచ్చెను. కాని, హృదయము దిటము చేసికొని, యామె యించుకంతయు బెదరక తన

ధారిని బోవుచుండెను. ఇట్లు కొంతదూరమేగు వరి కామెకంతయు నగమ్యగోచర మయ్యెను. బహుమార్గసంకులమైయున్న యాఢిల్లీ నగరమున నిప్పు డామె కేవైపునకుఁ బోవుటకుఁ దోఁచకుండెను. మార్గము తప్పినది. ముందునకు సాగుటకుఁగాని, వెనుకకు మఱలుటకుఁగాని, యామెకు దుస్సాధ్యమయ్యెను. ఆమె హృదయము భయవిహ్వలమై దడదడ కొట్టుకొనుచుండెను. ఇంక నామెకు దిక్కెవ్వరు? ఆ మహా పట్టణమున నా బాలిక నెఱిఁగినవా రెవ్వరు!" ఇట్లు పరిపరివిధముల నామె యోచించుచు నాప్రాంతముననున్న యొకమసీదుప్రక్కఁ గూలఁబడియెను. ఆమె హృదయమున దుర్వారమైన దుఃఖసాగర ముప్పొంగుచుండెను. ఏకధారగ నామె నయనాబ్జములనుండి యశ్రుబిందువులు రాలుచుండెను. వెక్కి వెక్కి యామె యేడ్వ మొదలిడెను. ఇంతలో నామార్గముననే పోవుచుండిన యొక మహమ్మదీయవృద్ధుఁ డాబాలికను గాంచి నిలచి "కమలా! ఏకాకివై యీ మార్గమధ్యమున నీ వేడ్చుచుంటి వేమమ్మా?" అని ప్రశ్నించెను. "కమలా" యను సంబోధనము వినినంతనే యామె విస్మితయై తలయెత్తి, కట్టెదుట అనుదినము దమగృహమునకుఁ బదార్థములఁ గొనివచ్చుచుండిన యావృద్ధునిఁ జూచెను. చూచి, మహానందమున నామె లేచి, "అయ్యా! నిరాశాసాగరమున మునిఁగిపోవనున్న నన్ను దరిఁజేర్ప నేతెంచిన నావవలె నీవు తటస్థమైతివి! నన్ను నాగృహముఁ జేర్చి పుణ్యముఁ గట్టుకొనుము" అని బ్రతిమాలెను. అందుల కాతఁడు సంతోషపురస్సరముగఁ దలయూఁచి, యామె కన్నుల నీరద్ది, తన వెంట నడువ నాజ్ఞాపించెను. మార్గమధ్యమున నాతఁడు కమలవలన, కుమారసింహుఁడు వారి యింటికివచ్చుట మానెననియు, వా రిప్పుడు కేవలము నిరాధారులైయుండిరనియు, యేదేని జీవనోపాధి లభింపవచ్చునని యామె ఢిల్లీకిఁ బయనమయ్యె ననియుఁ దెలిసికొనెను. అంత నావృద్ధుఁడు "అమ్మా! నీకేదేని యుద్యోగము కావలసియున్న నేను నీకు సమకూర్పఁగలను. కాని, నీవు మహమ్మదీయ గృహమునఁ బరిచర్యఁ జేయుట కంగీకరింతువా?" అని ప్రశ్నించెను. అందుల కాబాలిక మాతృరక్షణము తప్ప యన్యవిషయ మేమియు యోచింపక, "నా కెట్టి యభ్యంతరమును లేదు" అని బదులు చెప్పెను.

అంత నాతఁడు, "అట్లయిన, రేపటి యుదయమున నీవు సిద్ధముగ నుండుము. నేను నిన్ను "ఆగ్రా"నగరమునకుఁ దోడ్కొని పోయెదను. అచ్చట నీవు చక్రవర్తి రాణి వాసము నందుఁ గొలువుఁ జేయవలసియుండును. నీతల్లిని సహితము నీవెంటఁ దోడ్కొని పోవలెను. అచ్చట నీజీవనము సౌఖ్యావహమై యుండఁగలదు," అని నచ్చఁజెప్పెను. ఇంతలో వారిర్వురును కమలకుటీరప్రాంతమునకు వచ్చిరి. వృద్ధుఁ డామె నచ్చట విడచి తన దారినిఁ బోయెను. కమల గృహముఁ జొచ్చెను. సూర్యాస్తమయమై యప్పటికప్పుడే చాలకాలము గడచిపోయినది. కమలాకుమారీమానస

కుహరముపలెఁ బ్రపంచమంతయు నంతకంతకు నంధకార బంధురమయ్యెను.

IV

ఆపటినుండియు కమల చక్రవర్తి రాణి వాసమునందొక దాసిని! ఇది విధి నిర్ణీతము! ఇంక నెట్టెట్టి యభాగ్య వీచికలామె నావరిం నున్నవో యామెకుఁ దెలియదు. ఆరాత్రి యంతయు నామెకు నిద్ర లేదు. ధారాపాతముగ నశ్రుజలము లామె చెక్కుటద్దములపైఁ బారుచుండెను. అత్యంత సన్నిహితమైయున్న యాసేవకావృత్తి యామెతల్లికి సహితమేమియు నిష్టము లేకుండెను. కాని యేమి చేయఁగలదు. జీవనోపాధికి గత్యంతరము లేదు.

మఱునాఁటి యుదయమునఁ దనవాగ్దానము ప్రకారమా వృద్ధమహమ్మదీయుఁడువచ్చి వారిర్వురను మొగలాయి రాజధాని యగు "ఆగ్రా" నగరమునకుఁ దోడ్కొనిపోయెను. అచ్చట వారి నివాసార్థ మొకగృహమేర్పఱచి, కమలాకుమారిని అంతఃపురమునఁ బ్రవేశపెట్టెను. అచ్చట నామె యువరాజగు సలీంభార్యకుఁ జెలికత్తెయై యుండవలయును. కమల పూర్వచరిత్రమంతయు నెఱింగి యామె యధికారిణి మిక్కిలి జాలినొంది, యధికాను రాగమునఁ జూచుచుండెను. ప్రతిదినము నామె తనగృహమునకుఁబోయి తల్లికివలయు సపర్యలఁ జేసివచ్చున ట్లాజ్ఞాపించెను. అన్ని విధముల, కమల యచ్చట నిశ్చింతగనే జీవనము సాగించుచుండెను. ఎన్నఁటికైనఁ దన మనోహరుఁ డగు కుమారసింహుని ఆనగరమునఁ గలియఁజాలుదునను నాశాదీపిక యొక్కటి యామెహృదయమును విద్యోతమొనర్చుచుండెను.

ఒకనాఁడు కమల యంతఃపురము నుండి నిజగృహోన్ముఖియై పోవుచుండ, నామె కొక గొప్పజనసమూహ మెదురయ్యెను. ఆనాఁడా మొగలాయిరాజధానియందు గొప్పయుత్సవ మొక్కటి జరుగుచుండెను. ఆ యుత్సవమునందు పెద్దపెద్ద రాజకీయోద్యోగులు కొందఱు పాల్గొనుచుండిరి. గజాశ్వభటానీకములు బారులుతీర్చి వెనుక నడుచుండెను. చిట్టచివర కొక మహమ్మదీయ యువకుఁడు యోధవేషమున మనోహరమైన యొక హయరాజముపై నాసీనుఁడై వచ్చుచుండెను. ఈ యాశ్వికునిఁ గాంచినంతనే కమల కవ్యక్తమగు మనోవికారముత్పన్నమయ్యెను. ఆమె మానసము పరవశమగుచుండెను. ఆ యువకుని ముఖవిలాసము నిస్సంశయముగ కుమారసింహునిది. ధరించినది మహమ్మదీయ వేషము! తాను మానసింహుని బంధువర్గములోనివాఁ డనికదా చెప్పియుండెను. అది కల్లయా? ఇతఁడు నిశ్చయముగ కుమారసింహుఁడు కాఁడా? ఇట్టియోచనా సముద్రమున మునిఁగి, పారముఁ గానక కమల శూన్యదృష్టులఁ జూచుచుండెను.

చూచుచుండఁగనే యుత్సవ మదృశ్యమయ్యెను. ఇప్పు డామె కంతయు నంధకారమయమై తోఁచుచుండెను. తిరిగి యామె యంతఃపురోన్ముఖియై పోవసాగెను. మార్గమధ్యమున నామెకు తోడిపరిచారికయొక్కతె యెదురై యామెను బలుకరించెను. ఆమెను జూచి కమల, "అమ్మా! ఇప్పు డీయుత్సవము

నకుఁ జిట్టచివరను అశ్వారూఢుఁడై పోవుచుండిన యా యువకుఁ డెవ్వఁడు?" అని ప్రశ్నించెను. అందులకామె యాశ్చర్యపూర్వకముగ "అయ్యో! కమలా, యువరాజ కుమారుఁడగు ఖుస్రూను నీ వెఱుఁగవా? అతఁడు రాజా మానసింహునిమేనల్లుఁడు! ఎప్పటికైననాఁడే ఢిల్లీ సింహాసనముపై నధిష్ఠించుననునమ్మకముకూడ నాకుఁ గలదు!" అని మాఱు పల్కెను.

ఈ వాక్యములు కర్ణములు సోకినంతనే కమలాకుమారి హృదయప్రవృత్తి యెట్లుండెనో వర్ణింప నలవి కాదు. ఆమెకుమేనఁ జైతన్య ముడిగెను. అప్రయత్నముగ నశ్రుబిందువు లామె చెక్కుటద్దములపై జలజల ప్రవహింపసాగెను. ఇంతకాలమునుండియు నత్యంతానురాగమునఁ దనప్రాణధనముగఁ బ్రేమించు చుండిన యాతఁడొక మహమ్మదీయుఁడు! ఆపై చక్రవర్తికి సన్నిహితబంధువుఁడు. తానొక దరిద్ర హిందూబాలిక! ఇంక నాతనితోఁ దనకు వివాహ మెట్లు పొసఁగును? చిరకాలమునుండియుఁ దన మనోగతమై యున్న ప్రణయబీజము పుష్పించిఫలించుటెట్లు? అసంభవము! కేవల మసంభవము! ఒక్కపెట్టున నామె హృదయము క్రుంగిపోయెను.

దీర్ఘవిచారమున నామె వ్యాధిగ్రస్తయై తన యజమానురాలియొద్ద సెలవుఁ గైకొని తల్లియొద్దకుఁ బోయెను. తిరిగి మాసము దినములలో యువరాజ్ఞి వైద్య సహాయమున నామెకు గొంచెము స్వస్థత చేకూరెను. అనంతర మామె తన యధికారిణియొద్దకుఁ బోయి తనవ్యాధినివారణమగుట యందనేకవిధముల నామె తనకుఁ దోడై నందులకు కృతజ్ఞతాభివందనము లొనర్చి, "యువరాజ్ఞీ! నీకారుణ్యమును నే నెన్నఁటికిని మఱువఁజాలను. కాని, కొన్ని కారణాంతరములచే నేను నీ పోషణమునుండి పోవలసియున్నది. నాకు సెలవిమ్ము," అని పల్కెను. అందులకు యువరాజ్ఞి మిక్కిలి ఖేదపడి, ప్రయత్నించియుఁ గమలను దనపట్టుదలనుండి మరల్పఁజాలక, చివరకారాత్రియైన తనతో నామెను గడుపఁగోరెను. కమల యందుకు సమ్మతించెను. ఆ రాత్రి యంతఃపురగోష్ఠియందుగమల యొకదారుణమైన వృత్తాంతమును వినినది. ఖుస్రూ రాజకుమారుని, అనగా, తాను ప్రేమించిన కుమారసింహుని కారానిబద్ధునిఁ జేయుటకు సలీం పరిజనముచే ప్రయత్నములు జరుపఁబడుచున్నవి! ఈసమాచారము పిడుగుపాటువలె ఈమె కర్ణపుటములఁ బడినది. ఇంక నీ యపాయమునుండి తన ప్రేమపాత్రునిఁ దాను కాపాడుకొనుట యెట్లు? ఆ క్షణమేపోయి ఖుస్రూనివాసస్థలము గుర్తెఱింగి యాతనితో నీయుదంతమును దెలియఁజేయుటకే తొలుత నామె సంకల్పించుకొనెను. కాని, వెంటనే మనసు మార్చుకొని, యంతఃపురమును విడువక, ఇంకను దత్సంబంధములగు విశేషములను సంగ్రహించుట శ్రేయస్కరమని తలఁచి యతి జాగరూకతతో నంతయుఁ గనిపెట్టుచుండెను.

అంత నొకరాత్రి ఖుస్రూను బంధించుటకై యంతయు సర్వసిద్ధముగనున్న సమాచార మామెకుఁ దెలియవచ్చెను. "ఇంకఁగర్త

వ్యామేమి? నా కుమారసింహుని రక్షించుటెట్లు? నాప్రాణములనుఁ గాపాడిన యాదయామయుని ఋణమును నేను దీర్చుకొనఁజాలనా? పరంపరాగతములగుచున్న యిట్టి యోచనలతో నామె మైమఱచిపోయెను.

V

అక్బర్ చక్రవర్తి మరణానంతరము, ఆతని కుమారుఁడగు సలీము, సలీం జ్యేష్ఠపుత్త్రుఁడగు ఖుస్రూ వీరిద్దఱును ఢిల్లీ సింహాసనమునకై తగవులాడుకొనుచుండిరి. తండ్రి గతించిన పిమ్మట కుమారుఁడగు సలీమే రాజ్యార్హుఁడైనను, ప్రజాశత్రువై యాతఁడు పట్టు తప్పియుండెను. ఈ యవకాశమును జేకొని సైన్యాధ్యక్షుఁడగు మానసింహుఁడు తన మేనల్లుఁడగు ఖుస్రూను సింహాసనాధిష్ఠితునిఁ జేయుటకుఁ బూనుకొనెను.

అక్బర్ మరణవార్త వినినంతనే ఖుస్రూ తన మేనమామయగు మానసింహునిఁగలియు తలంపున, చంచలహృదయుఁడై వడి వడిగఁ బోవుచుండెను. అది రాత్రిభాగము. గాఢాంధకారము కన్నులున్నవారిని సహితము గ్రుడ్డివారినిగఁ జేయుచున్నది. ఇట్టి సమయమున ఖుస్రూ యేకాకియై యొకసన్నని బాటవెంబడి నతివేగముగఁ బోవుచుండెను. మార్గమధ్యమున నొకానొకవ్యక్తి యడ్డమై యాకస్మికముగ నాతని నిలువఁబెట్టెను.

“ఎవరువారు?” అనిగంభీరముగనాతఁడు ప్రశ్నించెను. అంత స్త్రీకంఠమున నావ్యక్తి, “ప్రభూ! ఈరాత్రి రాజభవనమునుండిమీరు కదలవలదు. సలీం పరిజనము మిమ్ముబంధించుటకై వేచియున్నారు,” అని మారుపల్కెను. ఈ వాక్యములందు ఖుస్రూ కించుకంతయు విశ్వాసము లేకుండెను. “నన్ను బంధించువారెవ్వరు?” అని యాతఁడు నిర్లక్ష్యముగ మందహాసముఁ జేసెను. అంతనామె “ప్రభూ! నన్ను క్షమించుఁడు! ఈ యాపత్సమయమున నేను మిమ్ము విడువను,” అని దృఢముగ నాతని చేయిఁ బట్టుకొనెను.

ఆ నిబిడాంధకారమునఁ దన్నట్లు నిర్బంధించుచున్న యావ్యక్తి యెవ్వరో యాతఁడు గుర్తింపలేకపోయెను. తప్పక ఆమె సలీం చారులయందొక్కతెయై యుండునని నిశ్చయించుకొని, యాతఁడామెను బలవంతముగఁ ద్రోసివైచి తనదారినిఁ బోయెను.

అట్లు కొంతదూరమేగుసరికి, హఠాత్తుగ నాయుధహస్తులగు సిపాయిలు కొందఱాతని పైఁబడిరి. ఒరనున్న ఖడ్గమును పైకిఁదీయుటకైన నాతని కప్పట్టున వీలులేకుండెను. అద్వితీయుఁడైన యాతఁడు త్తరక్షణమేవారిచే బందీకృతుఁడయ్యెను. పిమ్మట వారివలననే యాతఁడును ఘడియక్రిందతనకెదురైనయువతి సలీం శుద్ధాంతమునందు బానిసవృత్తినుండిన కమల యని తెలిసికొనెను. “కమల” యను నామాక్షరములు చెవిఁబడినయంతనే యాతని మానసాకాశమున మెఱుపు మెఱసినట్లయ్యెను. “ఆ కమలయే యీకమలయగునా? అయిన నామె సలీంశుద్ధాంతమునందలి బానిసయెట్లయ్యెను?” ఆతని హృదయము మిక్కిలి కళవళ మొందఁ జొచ్చెను.

అనతికాలములో సిపాయి లాతనిఁ దోడ్కొనిపోయి యొక చెఱసాలయందుంచిరి. ఆ కారాగృహాధికారి నాతఁడు కమలవిషయమై ప్రశ్నించెను, కాని విశేషమేమియు నాతనికిఁ దెలియలేదు. ఆమె యొకయంతఃపుర పరిచారికయనియు తన తల్లి మరణించిన కారణమున నామె యిప్పుడు దాసీవృత్తిని బరిత్యజించెననియు మాత్రమే యాతనికిఁ దెలిసెను. ఆ కమలయే తనప్రేమపాత్రమగుకమలయనియు, ఏకారణముచేతనో యీబానిసవృత్తి నవలంబించెననియు నాతఁడు స్థిరపఱుచుకొనెను.

మాఱువేషమున నాతఁడు దేశ సంచారముఁ జేయుటయు ఆనాఁడు ఎనుబోతు పదాహతులఁ జావనున్న కమలను తానురక్షించిన వృత్తాంతమును, పిమ్మట ననుదినమునువలయు వస్త్రాహారములను కమల యింటికిఁ దాను బంపుచుండిన సమాచారమును, క్రమ క్రమముగ నాతనికి జ్ఞప్తికివచ్చెను. చక్రవర్తి యాజ్ఞానువర్తియై తాను దక్షిణ హిందూస్థానమునకుఁ బోయియుండుటచే నాతఁ డామెనువాగ్దానప్రకారము చూడఁజాలక పోయెను. తిరిగి మూఁడుమాసముల పిమ్మట నాతఁడు ఢిల్లీనగరమును జేరికొని నప్పటినుండియుఁ బ్రతిదినము నాతఁడు కమలకుటీరమునకుఁ బోవుచుండెను. అనతికాలములోనే యవిభేద్యమైన ప్రేమపాశము వా రిరువురిహృదయములను బంధించెను. ఇట్లుండ, హఠాత్తుగ నొక్క దినమున నాతఁడు చక్రవర్తియాజ్ఞఁగొని కాశ్మీరదేశమునకుఁ బోయెను. ఇదియే దురదృష్టవంతురాలగు కమల నీచదశకుఁ బ్రారంభము. ఆ మీఁది కమలా వృత్తాంతము పాఠకులకుఁ దెలిసియే యున్నది.

కాని, తాను విదేశవాసియై యున్నను, ఇంతకాలము కమలాకుమారి ముఖకమలము దూరస్థమై యున్నను, ఆరాజపుత్రుఁడు కమలను మఱువలేదు. కాశ్మీరమునుండి మరలివచ్చిన యనంతర మాతఁడు ఢిల్లీకిఁ బోయి పరికించెను. కాని యానిరుపేద కుటుంబ మిప్పుడచ్చటలేదు. కమల వృత్తాంతమేమియు నాతనికిఁ దెలియలేదు. ఈ యుదంతములన్నియు నొక్కటొక్కటిగ, అంధకార మయమైన యాకారాగృహము నందాతని స్మృతిపథమున గోచరించెను. "కమలయెచ్చటనున్నది? నేనామెను మఱలఁజూడఁగలనా? ఆమె సజీవయైయున్నదా? లేక, కఠోరదారిద్ర్యదుఃఖముల సహింపఁజాలక మరణించినదా? ఛీ! అట్లేల జరుగును? ఈశ్వరపాలితమగు నీ విశాలవిశ్వమున తిండికిలేక మరణించిన ప్రాణి యొక్కటియును లేదు! ఆమె తప్పక జీవించియే యుండును. కటకటా! నేను నిర్భాగ్యుఁడను! దుర్బలుఁడను! కారాబద్ధుఁడనైన నేనింక నామె కేమి సహాయముఁ జేయఁగలను?" అని యాతఁడు బాష్పవారిపూరితములైనతనకన్నులనుమూసి, "దైవమా! అకాల మృత్యువునుండి నన్ను రక్షించి నాకమల కాధారముఁజూపుము" అని యంజలి మొగిడ్చెను!

ఈశ్వరానుగ్రహమున నచిరకాలముననే యాతనికి కారాగృహవిముక్తి కలిగెను. తన మేనమామ యగు మానసింహుని ప్రయత్నవిశేషముచే నాతఁడు చెఱనుండి తప్పింపఁ

బడి, యుదయపురమునకుఁ బోయి యుచిత సమయము లభించునంతవఱకు కచ్చటనే యుండు నట్లాజ్ఞాపింపఁబడెను. కాని, కమల వృత్తాంత ము నెఱింగి, యామెను జూడకుండ నాతఁ "డాగ్రా" నగరమును విడచుటెట్లు? ఈయుద్దే శముతో నాతఁడు మాఱువేషమున నా పట్ట ణమునందే కొన్నిదినము లుండుటకు నిశ్చ యించుకొనెను.

ఒకనాఁటి ప్రాతఃకాలమున నాతఁడు యమునానదీతీరమున నేకాకియై విహరించు చుండెను. అంత నాకస్మికముగ నాతని యెదుట సన్న్యాసినీ వేషమున కమలసాక్షాత్కరించెను.



అంత నాకస్మికముగ నాతని యెదుట సన్న్యాసినీవేషమున కమల సాక్షాత్కరించెను.

తల్లి మరణానంతరము కమలవిరాగినియై సన్న్యసించెను. చూచినంతనే కుమారసింహు నామె గుర్తించినది. చిరకాంక్షితమైన సమావేశము వారిర్వురకు నీ విధముగ జరిగెను.

కమలను చూచినంతనే ఖుస్రూ మహా నందపరవశుఁడై యామెను గౌఁగలించుకొనఁ బోయెను. కాని, కమల యాతని బాహుబంధ మునఁ జిక్కక తప్పించుకొని, యాతనితో, "ప్రభూ! క్షమింపుఁడు. తాము రాజపుత్రులు కారనియు మహమ్మదీయాన్వయసంజాతులని యు,తమ ప్రస్తుతనామము కుమారసింహుఁడు కాక ఖుస్రూ యనియు నే నిప్పుడు తెలిసికొం టిని! తొలుతనే తమనిజవృత్తాంతము నా కెఱిఁగించియుండిన, నేను మిమ్ముఁ బ్రేమించు టకే సాహసింపకయుందును. ప్రేమించి యీ విధముగ నగాధమైన యీ దుఃఖసాగరంబున మునిఁగిపోవకయుం దును!" అని పల్కి బొటబొట కన్నీరుఁ గార్చెను.

అంత నాతఁడు, "కమలా! నాయవజ్ఞ తను మన్నింపుము! ఆవిషయమై ముచ్చ టించుటకు నాకిప్పు డవకాశము చాల దు. నన్ను శత్రువు లు వెంబడించుచు న్నారు! ఒక్క ప్ర శ్నకు మాత్రము నాకుఁ బ్రత్యుత్తరమిమ్ము. నన్ను వివాహమాడెదవా?"

ప్రేమామృతమొలుకుచున్న యీ ప్రశ్న కర్ణపుటముల సోఁకినంతనే కమలదేహ మా

పాదమస్తకమును బులకితమయ్యెను! దీర్ఘమగు నిట్టూర్పు విడచి, యామె "అయ్యో! నీవు నా కుమారసింహుఁడవై యుండిన—"

ఖుస్రూ—"కమలా! నన్ను క్షమింపుము! నీవు నన్ను వివాహమాడెదనని చెప్పుము. నా కదియే చాలును. ఆమీఁద నింక నే నీఢిల్లీ సింహాసనమున కేనియు నపేక్షింపను."

కమల—"కుమారసింహా! నిన్ను వివాహమాడెదనని చెప్పుటకే నా హృదయము నన్నుఁ బ్రోత్సహించుచున్నది. అందుచే నీదృఢాలింగనశాశ్వతానందమనుభవింపఁ గలను! ఈ ఢిల్లీ సింహాసన మధిష్ఠించు మహాభాగ్యముసహితము నే ననుభవింపఁ గలనను సంపూర్ణవిశ్వాసమున్నది! కాని, ప్రభూ! చిరకాలవర్ధితమైన నామతసాంప్రదాయమును, కులగౌరవమును, నేను కళంకభూతముఁ జేయఁజాలను. వాని నిమిత్తము నేను నా ప్రేమధనమును ధారపోయుటకు సంసిద్ధనై యున్నాను. నా మాతాపితరులు మరణించిరి కాని, వారియాత్మశాంతి నాసౌఖ్యముకన్న వేయిరెట్లధికము. నన్ను క్షమింపుము!" అని బాష్పాకులనేత్రయై గద్గదస్వరమున కమల మాఱుపలికెను.

ఆమె వాక్యములను ఖుస్రూ సావధానముగ నాలించి, యామె యెదుట మోకరించి, "కమలా! ఇట్టి మహోన్నతాదర్శవిరాజితవైన నిన్ను నేనొక ప్రత్యక్షదైవతముగ భావించుచున్నాను! నీ యంతరాత్మ కెట్టిభంగపాటును కలిగింప నే నిచ్ఛగింపను. కాని, యొక్క కోరికమాత్రము నేను నిన్నుఁ గోరెదను. నా యవసానసమయమునందుమాత్ర మొక్కసారి నీ దివ్యదర్శన మిచ్చి నన్ననుగ్రహింపుము! ఈమాటలతో నాతఁడా ప్రదేశమును విడచి యదృశ్యుఁడయ్యెను.

నేఁటి నుండియు ఖుస్రూ హృదయమునం దొక గొప్పపరివర్తనము జరిగెను. ఇప్పు డాతని కెట్టి యైహికభోగాశక్తియు లేదు. ఢిల్లీ సింహాసనాపేక్షయు సంపూర్ణముగ నశించెను. జీవితమునం దాతనికి విరక్తి పొడమెను. మేనమామయు, శ్రేయోభిలాషియు నగు మానసింహుని యాజ్ఞానుసార మాతఁ డుదయపురమునకుఁ బోలేదు. తిరిగి సలీం పరిజనముచే నాతఁడు బందీకృతుఁడై గ్వాలియర్ కారాగృహమునం దుంచఁబడెను. పది దీర్ఘవర్షములా చెరసాలయం దాతఁడు గడపెను. అనంతరము రాజాజ్ఞచే నాతఁడు చంపఁబడెను. హంతకుల ఖడ్గాహతులచే నాతని దేహము చీల్పఁబడుచున్న సమయమున, నాతనితోఁ గూడ నొక యువతీమణి సహితము బలియగుచుంటఁ గాంచి యెల్లరును విస్మితులైరి. కడప్రాణముతో ఖుస్రూ ఆమెనుఁ జూచి "నీవెవ్వరవు?" అని యామె నడిగెను. అందుల కామె కొనయూపిరితో మందహాసముఁ జేయుచు, "కుమారసింహా! నేను కమలను! ఇదియే మన వివాహము! ఈ హంతకుల ఖడ్గములే మనలను గూర్చినవి!" అనిపల్కి ప్రాణములు విడచెను.